# విశాలాంధ్ర గోదావరి జిల్లా
## కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

## ఎస్సీ, ఎస్టీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**విశాలాంధ్ర - అమలాపురం :** షెడ్యూల్ కులాల, తెగల అత్యాచారాల నిరోధక చట్టం కింద నమోదైన కేసులను సత్వరం పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పౌర హక్కుల రక్షణ ఎస్సీ, ఎస్టీలపై దురాగతాల నివారణ చట్టం అమలు పై జిల్లా అప్రమత్తత పర్యవేక్షణ అధికారులతో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయ, పోలీస్, రెవెన్యూ సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. షెడ్యూల్ కులాల, తెగల సామాజిక ఆర్థిక రంగాలలో సమాన అవకాశాలను పొందేందుకు వారికి సామాజిక న్యాయంతో పాటుగా అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ కల్పిం చేందుకు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు ఉన్నతి పథకం ద్వారా యూనిట్లు మంజూరు చేస్తూ వారి జీవన ప్రమాణాలు పెంపుదలకు పేదరిక నిర్మూలన కార్యక్రమాల ద్వారా పాటుపడాల న్నారు. వసతి గృహాలలో ఇంటర్నల్ వైరింగ్ ఆధునికరించాలని క్రీడా సామాగ్రిని సమకూర్చాలని, విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం పరుపులు ఏర్పాటు చేయాలని, శిథిలావస్థలో ఉన్న గుమ్మాలు కిటికీలను ఆధునికరించి దోమల బెడద నుండి పిల్లలకు రక్షణ కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల ద్వారా నమోదైన కేసుల సత్వర విచారణకు ఉద్దేశింపబడిన ప్రత్యేక కోర్టులో కేసుల సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లాలో డివిజన్ స్థాయిలో నమోదైన అట్రాసిటీ కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, సాంఘిక సంక్షేమ సాధికారిత శాఖ జిల్లా అధికారిని పి. జ్యోతిలక్ష్మి దేవి, డిఎస్పీలు అంబికా ప్రసాద్ రామ కృష్ణ, ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా కుడుపూడి

**విశాలాంధ్ర - అమలాపురం :** అంబేద్కర్ కోనసీమ జిల్లా లీగల్ సెల్ వైసిపి లీగల్ అధ్యక్షునిగా అమలాపురంనకు చెందిన సీనియర్ న్యాయవాది కుడుపూడి అశోక్‌ను నియమించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి తాను అందించిన సేవలకు గాను, తనకు ఈ పదవి అందజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ విజయానికి రాబోయే రోజులలో మరింత కృషి చేస్తానని అన్నారు. త్వరలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తానని తెలిపారు.

## భారీ అన్న సమారాధన

**విశాలాంధ్ర - అనపర్తి :** స్థానిక పాత ఊరిలోని మసీద్ సెంటర్లో శ్రీ బాల గణపతి యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల్లో భాగంగా 5 వ రోజైన శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు.సుమారు 5 వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. కమిటీ వారికి ఆసరాగా పలువురు మహిళలు, పురుషులు స్వచ్ఛందంగా వడ్డన కార్యక్రమంలో పాల్గొని తమ సేవా నిరతిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్రి శ్రీనివాసరెడ్డి (స్వీట్ స్టాల్) మండ శ్రీనివాసరెడ్డి, వెచ్చ వెంకట్రావు (బుల్లయ్య), చింతపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర - జగ్గంపేట :** అంగన్వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ జగ్గంపేట సిడిపిఓ ఎం.పూర్ణిమ మీడియాకు ఇచ్చిన ప్రకటనలో కోరారు. కిర్లంపూడి మండలం గజపతినగరం 9కి బిసిఎ, గండేపల్లి మండలం కె గోపాలపురం 1కి ఒసి, జగ్గంపేట 11కి ఓసి, జగ్గంపేట 14కి బిసి-బి రిజర్వు చేసినట్టు తెలిపారు. ఆయా గ్రామాల్లో స్థానికులైన వివాహ మహిళలు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 29వ తేదీ లోపు దరఖాస్తులను జగ్గంపేట కార్యాలయానికి అందజేయాలన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**విశాలాంధ్ర - అయినవిల్లి :** విలస జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు నడింపల్లి వెంకటసత్య తేజ వర్మ అందించిన స్టడీ మెటీరియల్‌ను జడ్పీటీసీ గన్నవరపు శ్రీనువాస్, స్థానిక సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ చేతులు మీదుగా శుక్రవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుబ్బరాజు, ఎంఈవోలు కనకదుర్గ, శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్‌పై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర - కొత్తపేట :** కాలుష్యంపై ఓజోన్ రక్షణ దిశగా అందరూ అవగాహన కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా శాస్త్ర సాంకేతిక విభాగపు కన్వీనర్, జిల్లా రిసోర్స్ పర్సన్ డాక్టర్ బి. రాంప్రసాద్ అన్నారు. స్థానిక ప్రియదర్శినీ బాలవిహార్‌లో ఏర్పాటు చేసిన ఓజోన్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు జె. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని రకాల కాలుష్యాలపైనా చిన్నతనం నుండి అవగాహన పెంచుకోవలసిన కాలంలో మనమున్నామన్నారు. విద్యా సంస్థలలోనూ తరచు ఇలాంటి సదస్సులు జరగడం ఎంతో అవసరమని తెలిపారు. . జన విజ్ఞాన వేదిక ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఈ నెల 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు విద్యా సంస్థల్లో ఓజోన్ పై అవగాహనా కార్యక్రమాలు జరుపుతున్నారనీ అందులో భాగంగా శుక్రవారం ఈ సదస్సును ఏర్పాటు చేసామని తెలిపారు. అవగాహన కోసం అనేక చార్టులు రూపొందించి ప్రదర్శించారు. కార్యక్రమంలో కొత్తపేట మండలం జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కెవి రమణ, ప్రియదర్శినీ బాలవిహార్ కరస్పాండెంట్ ఏబీసీ దేవ్, గణిత, సాంఘిక ఉపాధ్యాయులు ఎ. సాహిత్య, కె. నాగేంద్ర కుమార్, ఎఎస్సార్ మూర్తి, ఇతర ఉపాధ్యాయులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**విశాలాంధ్ర - ముమ్మిడివరం :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయంలో కాంట్రాక్టు ప్రతిపాదికన పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అధికారి జీవీ సత్యవాణి తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ (ఓసి కేటగిరి) ప్రాజెక్టు అసిస్టెంట్(ఓసి కేటగిరి) బ్లాక్ కోఆర్డినేటర్ (ఓసి కేటగిరి) పోస్టుల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అర్హత కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రోడ్డు పనులలో నాణ్యత పాటించడం లేదు

**విశాలాంధ్ర - సీతానగరం:** రోడ్డు పనులలో నాణ్యత పాటించడం లేదని టీడీపీ రాజానగరం నియోజకవర్గం ఇంఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. శుక్రవారం మండలంలో గల వెదుళ్ళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును గ్రామస్తులతో కలిసి బొడ్డు వెంకటరమణ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు వంద కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి పనుల్లో నాణ్యత లోపం కనపడుతోందని అన్నారు. రోడ్డు నిర్మించిన రోజుల వ్యవధిలోనే బీటలు వారిందని దీనిని బట్టి రోడ్డు నిర్మాణం ఎంత నాణ్యతతో జరుగుతుందో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ప్రజా ధనం వృదా కాకుండా రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలని 27న వామపక్షాల నిరసన

**విశాలాంధ్ర - రాజమహేంద్రవరం:** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 27వ తేదీన వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ. సిపిఎం, తూర్పుగోదావరి కార్యదర్శులు టి.మధు, టి.అరుణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్యామల సెంటర్ వద్ద ఉన్న సిపిఎం కార్యాలయంలో సీపీఐ, సిపిఎం నాయకత్వం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మధు, అరుణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధం ఉందని అన్నారు. కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచుతున్నారని విమర్శించారు. టెక్నాలజీ పెరిగిన తరుణంలో విద్యుత్ యూనిట్ రూపాయికి అందించవచ్చునని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజలకు కరెంట్ బిల్లు చూడగానే షాక్ కొడుతోందన్నారు. ఇప్పటికే స్లాబులు మార్చి భారం మోపారని, ఇప్పుడు ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాల కాలంలో వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజల నెత్తిన తాజాగా వచ్చే నాలుగు సంవత్సరాలలో 31 వేల కోట్ల భారం ప్రజలపై మోపనున్నారని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ధర్నాలకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా అనుమతి ఇవ్వలేమని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, పి.మురళి, సీపీఐ నగర కార్యదర్శి కొండల రావు, నాయకులు కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఎస్‌పిఎఫ్ కీలక భూమిక

**విశాలాంధ్ర - రాజోలు :** ప్రభుత్వ ఆస్తులు, ముఖ్యమైన వ్యక్తుల రక్షణలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (ఎస్‌పిఎఫ్ ) కీలక భూమిక పోషిస్తుందని ఎస్‌పిఎఫ్ రాజమహేంద్రవరం కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహా రావు అన్నారు. శుక్రవారం రాజోలు మండలం పొదలాడ శుభమ్ గ్రాండ్ నందు నిర్వహించిన దర్బార్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన దర్బార్‌లో అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులైన సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, ఎయిర్ పోర్టులు, బ్యాంకులు, నగదుబండాగారాలు, ప్రముఖుల నివాస గృహాలు, తిరుమల తిరపతి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం వంటి ప్రముఖ దేవస్థానాలు, ఓఎన్జీసీ, విద్యుత్ ప్రాజెక్టులు, డ్యాములు పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. కోనసీమ ప్రాంతంలో ఉన్న ఓఎన్జీసీ బావుల వద్ద గస్తీ నిర్వహిస్తూ ఎటువంటి ప్రమాదాలు, విధ్వంసాలు, దొంగతనాలు జరగకుండా, మొబైల్ పెట్రోలింగ్ చేస్తూ, నిరంతరం సాయుధ దళాలతో ఎస్‌పిఎఫ్ పహారా నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం సిబ్బంది విధివిధానాలు, కర్తవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాన్ కమాండెంట్ ఒ. కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ ఎన్. సత్యనారాయణ, ఎస్‌ఐలు బి.రమేష్, ఆర్ .ఆదినారాయణ, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి జగనే ముఖ్యమంత్రి

**విశాలాంధ్ర - ఉప్పలగుప్తం :** ఉప్పలగుప్తం మండలం గ్రామ సచివాలయం 2 పేరాయి చెరువు బడుగుపేట నుండి గడపగడపకు మన ప్రభుత్వం సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందిస్తున్న పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం పేరాయి చెరువులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ పినిపే శ్రీకాంత్ పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి వివరించి జగనన్నను మళ్లీ ముఖ్య మంత్రిగా మనమందరం చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది, వాలంటీర్లు, ఎంపీడీవో కెవి ప్రసాద్ తదితరులున్నారు. జెడ్పీటీసీ గెద్దం సంపద రావు, మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోటూరి సత్యం కాపు, పేయ్యల రమణ, పేయ్యల విష్ణు, చిక్కం బాలయ్య, కోటుం లోవరాజు, కొండబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిరసన

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** జి.పి.యస్ అమలు కోసం ఆర్డినెన్సు తెచ్చిన ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిరసన గా తాళ్ళపూడి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ అహ్మద్ మాట్లాడుతూ పాత పెన్షన్ మాత్రమే అమలు చేయాలి అని కోరారు. జిల్లా సి.పి.యస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉద్యోగుల మాటను పెడచెవిన పెట్టి కేవలం కాంట్రిబ్యూషన్‌గా తమ వద్ద నుండే డబ్బు తీసుకొని తిరిగి అదే డబ్బుల తో పెన్షన్ ఇస్తాను అనడం చాలా దుర్మార్గం అని జి.పి.యస్ బిల్లు ను అందరూ వ్యతిరేకించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు కిషోర్, జూనియర్ అసిస్టెంట్ దీపక్, వి.ఆర్.వో లు,వి.ఆర్.ఏ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పదోరోజుకు చేరుకున్న దీక్షలు

**విశాలాంధ్ర - పిఠాపురం టౌన్ :** రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న నారా చంద్రబాబు నాయుడుకి ప్రాణహాని ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెలకుంది అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే వర్మ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పిఠాపురంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరుకున్నాయి. ఈ పదవరోజు దీక్షలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన రైతులు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షలను మాజీ ఎమ్మెల్యే వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**విశాలాంధ్ర - గోపాలపురం :** ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా తమను తాము కాపాడుకొంటూ ఇతరులకు ప్రమాదం జరగకుండా వాహనాలు నడపాలని ఎస్‌ఐ కే. సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం జాతీయ రహదారి 516 డి లోని ప్రధాన కూడలి నుండి కొయ్యలగూడెం రోడ్డు లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు డివైడర్ సూచికల వద్ద రేడియం స్టిక్కరింగ్ ఉన్న డ్రమ్ములను పలుచోట్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లా డుతూ ప్రమాదాల సూచికలలో గోపాలపురం నుండి కరిచర్లగూడెం వరకు ప్రాంతం 230 వ స్థానంలో ఉందని, ప్రమాదాలకు నిలయంగా ఈ ప్రాంతం ఉందని గుర్తు చేశారు. వాహన చోదకులు వాహనాలను నడిపేటప్పుడు ఈ ప్రాంతాలలో రోడ్డు నియమ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఓపిఎస్‌ను తక్షణమే అమలు చేయాలి

**విశాలాంధ్ర - గోపాలపురం :** రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ తక్షణమే అమలు చేయాలంటూ ఫ్యాప్టో సంఘాల ప్రతినిధి ఎ. జాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉద్యోగ సంఘాలు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై తమ నిరసన తెలియజేశారు. మండలం లోని రాజంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఫ్యాప్టో పిలుపుమేరకు ఉద్యోగ సంఘాలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియ చేస్తూ విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో ప్రతినిధి ఏ జాన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పాదయాత్రలు తమ పార్టీ అధికారంలోకి రాగానే సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ అమలు చేస్తామని ఇచ్చిన మాట నాలుగున్నర సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు. మాట మార్చని మడమ తిప్పని నాయకుడిగా ఇచ్చిన హామీలు ఆమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఏ. జాన్ బాబు, జి. రవి, ఎస్ కే వలి, సి హెచ్. తాతారావు జి. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ రెవెన్యూ అధికారులకు వినతి

**విశాలాంధ్ర - మామిడికుదురు :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు మామిడికుదురు మండల తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ శరణ్యకు శుక్రవారం మెమోరాండం ఇచ్చారు. ఈ మేరకు జాలెం సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడంపట్ల తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పై మెమోరాండంలో ఉన్న విషయాలను రాష్ట్ర గవర్నర్‌కు పై అధికారుల ద్వారా తీసుకెళ్లాలని మామిడికుదురు డిప్యూటీ తహశీల్దార్‌ను కోరినట్లు జాలెం తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం గ్రామ వార్డు నెంబర్ కోళ్ల సురేష్ కూడా పాల్గొన్నారు.

## ఎలుకల నిర్మూలనపై అవగాహన సదస్సు

**విశాలాంధ్ర - ఉప్పలగుప్తం :** ఉప్పలగుప్తం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో వరి పంటలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం శుక్రవారం నిర్వహించి రైతులకు బ్రోమోడైలిన్ మందును పంపిణీ చేశారు. రైతులు అందరూ సామూహికంగా ఈ మందును వరి పొలాలలో ఉపయోగించి ఎలుకల నుండి పంటను కాపాడుకోవాలని వ్యవసాయాధికారి కుమార్ బాబు తెలిపారు.


**PUBLICATION**
**IN THE COURT OF THE HON'BLE**
**II nd ADDI DIST COURT:**
**DR B.R AMBEDKAR KONASEEMA**
**DIST: AMALAPURAM**
**ARBEP No 152/2018**
**In**
**PARC No 421/2021**

Between
Shriram Transport Finance Co., Ltd
Mandapeta Branch. Rep by its GPA holder - D Hr

Vs

KuppalaRambabu & others - JDrs
**2nd JDr: S.B Rohini Devi W/o. Prasanna Kumar,** Transport Business, Resident of HNo: 21-7-34/2, Kontha muru, Rajahamahendravaram, E. G. Dt.

The above named D Hr company has instituted the above ARBEP against you, and the same stands posted to **25-09-2023 at 10.30 A M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at **10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//

Amalapuram
Dt 22-08-2023

**D.V.V.S. Murthy**
Advocate, Amalapuram,
98483 44577

**PUBLICATION**
**IN THE COURT OF THE HON'BLE**
**II nd ADDL DIST COURT:**
**DR B.R AMBEDKAR KONASEEMA**
**DIST: AMALAPURAM**
**ARBEP No 240/2022**
**In**
**ARC No 395/2021**

Between
Shriram Transport Finance Co., Ltd
Mandapeta Branch, Rep by its GPA holder - DHr

Vs

PampanaSathish & Other - JDrs
**1st JDr: PampanaSathish, S/o. Nageswara Rao,** Resident of H.No: 4-217, Podagatiapalli Village, Ravulapalem Mandal. E. G. Dt.
**2nd J.Dr:Kaki Chandra Rao, S/o.Subba rao,** Resident of H.No: 9-171,Kotha Colony Ravulapalem Village, & Mandal. E. G. Dt.

The above named D Hr company has instituted the above ARBEP against you, and the same stands **posted to 25-09-2023 at 10.30 A M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at **10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparty as per Law.

//by the orders of the Hon'ble court//

Amalapuram
Dt 22-08-2023

**D.V.V.S. Murthy**
Advocate, Amalapuram,
98483 44577

**ప్రకటన**

తూ.గో.జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ కాపురస్తులైన నా క్లయింట్స్ (1) **తిరంశెట్టి శ్రీనివాస్, తండ్రి వెంకటేశ్వరరావు** అను ఆసామి 'ఎ' షెడ్యూల్ ఆస్తి చ.గ.176ఎ-25ములతో కూడిన స్థలమును పారీకత్తు దస్తావేజు నెం.**8392 ఆఫ్ 2022** రుతో, ది.వి.**28-11-2022** తేదీన **గురజాలపు రేణుక** వద్ద కొనుగోలు చేయ దల్చినారు. మరియు (2) **బేకు మాధవి, భర్త : బేకు సుబ్రహ్మణ్యం** అను ఆసామి 'బి' షెడ్యూల్ ఆస్తి చ.గ.176ఎ-25ములతో కూడిన స్థలమును పారీకత్తు దస్తావేజు నెం.**8392 ఆఫ్ 2022** రుతో, ది.**28-11-2022** తేదీన **కందితట్ల వెంకటలక్ష్మి** వద్ద కొనుగోలు చేయదల్చినారు.

పై పారీకత్తు దస్తావేజుకు ముందు లింక్ రిజిష్టర్డ్ దస్తావేజు నెంబర్.**1603 ఆఫ్ 1982** రుతో, సర్వేనెంబర్: 474/5ఎ రు, సమీప డోర్‌నెంబర్: 115-6-93రు లే- అవుట్ ప్లాట్ నెంబర్ : 28 రుతో చ.గ.352-50 ముల ఖాళీ నివేశన స్థలము కోలమూరు గ్రామం, రాజమహేంద్రవరం రూరల్ లోనిది, సదరు అమ్మకపుదార్లు యొక్క తండ్రి గారైన **కొల్లి కృష్ణశాస్త్రి** గారు కొనుగోలు చేసిన దానిని, పై అమ్మకపుదార్లు ఆటోలో కోటిపల్లి బస్‌స్టాండ్‌కు వచ్చుచున్నందున, దారిలో పడిపోయినందున, వారు ది.వి.**18-11-2022** సం.ము తేదీన ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపర్, తూర్పుగోదావరి ఎడిషన్‌లో ప్రకటన ఇచ్చినారు. సదరు పారీకత్తులో ఉదహరించిన ఆస్తులను నా క్లయింట్స్ కొనుగోలు చేయదల్చినారు. సదరు ఆస్తులపై ఏమైనా అభ్యంతరము వున్న యెడల, ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోగా తెలియజేయవలెను. లేనియెడల, సదరు ఆస్తులు నిర్వివాద నిస్సేచ్చిత ఆస్తులని భావించి, నా క్లయింట్స్ కొనుగోలు చేసెదరు. తదుపరి, ఎటువంటి లీగల్ చర్యలు జరిగినను, నా క్లయింట్లను బైండ్ చేయవు.

**అల్లంకి రఘురామ్**, అడ్వకేట్ & నోటరీ
రాజమహేంద్రవరం అర్బన్ పెద్దవీధి, జాంపేట,
తేది.23-09-2023 సెల్: 9247465589


## ప్రజా సమస్యలపై స్పందన

### జగనన్నకు చెబుదాంలో 298 అర్జీలు

**విశాలాంధ్ర - యు కొత్తపల్లి :** ప్రజా సమస్యలపై స్పందన కార్యక్రమం జగనన్నకు చెబుదాం కార్యక్రమం కొత్తపల్లి సురక్ష కల్యాణ మండపంలో శుక్ర వారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎ రమణారెడ్డి, కాకినాడ ఆర్డీవో ఎన్‌వీవీ సత్యనారాయణ పాల్గొనగా పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి 298 అర్జీలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్. సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో మద్యం(సారా) ఏరులై పారుతున్నదని, దీనిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణాలు గ్రామాలు అని తేడా లేకుండా బెల్ట్ షాపుల్లో మద్యం విచ్చల విడిగా అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. స్థానికంగా ఉప్పాడలో స్మశాన వాటిక, మౌలిక సదుపా యాలు కల్పించాలని, నాగులపల్లిలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్థలం చూపించాలని, ఎండపల్లి చెరువులో పేదలకు ఇళ్ల పట్టాలు అందుకోవాలని, కోతకు గురవుతున్న బీచ్ రోడ్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్ పలువురు సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో రావు అక్షయ్, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు కే సింహాచలం, కరణం విశ్వనాథం, కాళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ సర్వేయర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ

**విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ :** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కా రం కోసం ప్రత్యేక స్పందన(గ్రీవెన్స్) కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉద్యగుల ప్రత్యేక గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్ డిఆర్వో నరశింహులతో కలసి ఉద్యోగుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టరు తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటిని పూర్తి స్థాయిలో పరిష్కారం చేసేందుకు ప్రతి మూడో శుక్రవారం జిల్లా స్థాయిలో ఉద్యోగుల గ్రీవెన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి 7 అర్జీలను స్వీకరించామన్నారు.

**372 గ్రామ సర్వేయర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ:** గతనెలలో 2019 లో నియామకం అయిన గ్రామ సర్వేయర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ, సర్వీస్ రిజిస్టర్ ల వివరాలు నమోదు కోసం అర్జి ఇవ్వడం జరిగిందని జేసీ తేజ్ భరత్ తెలిపారు. ఈ క్రమంలో గ్రామ సర్వేయర్ల సమస్యను సిసిఎల్ఏ దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగిందన్నారు. ఆక్రమంలో జిల్లా సర్వే ల్యాండ్ అధికారి ద్వారా జిల్లాకు చెందిన 372 గ్రామ సర్వేయర్ల సర్వీస్ క్రమబద్ధీకరణ చేసి, వాటి వివరాలు సర్వీస్ రిజిస్టర్ లలో నమోదు చేసి సమస్య ను పరిష్కరించినట్లు తెలిపారు.

## అర్జీదారుల సమస్యలపై స్పందించే తీరు క్రియాత్మకంగా ఉండాలి

**విశాలాంధ్ర - పి గన్నవరం :** ఎంతో వయ్య ప్రయాసలకోర్చి స్పందన కార్యక్రమానికి విచ్చేసే అర్జీదారుల సమస్యల పట్ల స్పందించే తీరు క్రియాత్మకంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పి గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి నిబంధనలకు లోబడి తగు పరిష్కార మార్గాలు అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో చూపాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుండి సుమారు 110 వినతులను జాయింట్ కలెక్టర్, ఆర్డీవో ఎం.ముక్కంటి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వరరావు రహదారులు భవనాల శాఖ ఈఈ బి రాము, తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు శ్రద్ధ వహించాలి

**విశాలాంధ్ర - నిడదవోలు :** గ్రామీణ ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ జానకిప్రియా అన్నారు. నిడదవోలు మండలం తాడిమళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కంసాలిపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకిప్రియా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వైద్యులు అందిస్తున్న సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో రోగులకు బీపీ,షుగరు పరీక్షలతో పాటు ఆయాసం, ఫిట్స్ ఉన్న రోగులకు ప్రత్యేక పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. గర్భిణీలకు రక్త పరీక్షలు,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తుల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలతో పాటు మందులను అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులకు అంగనవాడి కేంద్రాలలోని పిల్లల తల్లులకు ఎనిమియా గురించి,పోషకాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ జోసఫ్,ఎమ్ ఎల్ హెచ్ పి. పద్మ, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి కనికెల్లి శేషుకుమారి,పి.విజయబాబు, ఆశాలు బట్టు సుజాత,మడతలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తేలుకుట్టి బాలిక మృతి

**విశాలాంధ్ర - గోకవరం :** తేలు కుట్టడంతో 6 సంవత్సరాల బాలిక మృతి చెందిన సంఘటన గోకవరం మండలం, రంపయర్రంపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నూకతట్టు శ్రీను, ప్రశాంతి దంపతుల కుమార్తె తబితకు (6) ఇంటి దగ్గర ఆడుకుంటున్న సమయంలో తేలు కుట్టడంతో బాలికను హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. గురువారం ఉదయం బాలిక మృతి చెందినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న తన కుమార్తె చనిపోవడం వల్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత

**విశాలాంధ్ర-కొయ్యలగూడెం :** ప్రజా సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని కొయ్యలగూడెం మండల ఎంపీపీ గంజిమల రామారావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యకు రూ.15 లక్షల ఎంపీపీ నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ప్రజా సమస్యలు విన్నారని ఆయన ఆదేశాల మేరకు ఆయన సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రామారావు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతొ నూతన డ్రైనేజీలు, సిసి రహదారులు నిర్మించడం ద్వారా గ్రామం అభివృద్ధి చెందుతుందని, పరంపూడి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిస్తున్న శాసనసభ్యులు తెల్లం బాలరాజుకు, ఎంపీపీ గంజిమల రామారావుకు, ఎంపీటీసీ సభ్యులకు, వైకాపా నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మంతెన సోమరాజు, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, ముప్పిడి చిన్నబాబు, మండల సచివాలయాల కన్వీనర్ నూకల రాము, ఎంపీటీసీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, ఘంటసాల సీనమ్మ, చింతా శ్రీదేవి,వార్డు మెంబర్లు పులపల్లి రవికుమార్, ఊసల దివ్య రాజేష్, బాబు జగజీవన్ రామ్ యూత్ ప్రెసిడెంట్ బొబ్బర చిట్టిబాబు, బొబ్బర సుబ్బారావు, ఎస్ కే బాజీ, మారిశెట్టి శ్రీను, చిటికెన నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఉండి ఏఎంసి నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-ఉండి:** ఆదివారం నిర్వహించనున్న ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ బొక్క వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ చేకూరి రాజా నరేంద్ర కుమార్ అన్నారు. ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటుచేసిన నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ మేకా శేషుబాబు, పిల్లి సుభాష్ చంద్రబోస్, క్షత్రియ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసురాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ డిసిసిబి చైర్మన్ పి వీ ఎల్ నరసింహ రాజు హాజరవుతున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తొలగించడం తగదు

**విశాలాంధ్ర - గణపవరం:** భారత రాజ్యాంగ పీఠిక నుండి సెక్యూలర్, సోషలిస్ట్, పదాలను తొలగించిన కేంద్ర నరేంద్ర మోడీ బీజేపీ ఆర్. ఎస్. ఎస్ సర్కార్ చర్యలను తీవ్రంగా ఖండిస్తూ కెవిపియస్ మండల కార్యదర్శి చిన్నం చిన నాగేశ్వరరావు శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ మతాలు సంస్కృతి సంప్రదాయం జీవన విధానం తో జీవిస్తున్న దేశ పౌర సమాజానికి అందరి ప్రయోజనాలకు భంగం వాటిల్లే విధంగా రాజ్యాంగంను మార్చడానికి దేశాన్ని సెక్యూలర్ సోషలిస్ట్ విధానం నుండి కాషాయం హిందూత్వ వైదిక మత సనాతన మనువాద అమానవీయ రాజ్యంను నిర్మించడానికి నరేంద్ర మోడీ బీజేపీ సర్కార్ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థ కు వ్యతిరేకంగా చేపడుతున్న బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ సర్కార్ పైన సామాజిక ఉద్యమం నకు మరో స్వాతంత్ర ఉద్యమం చేయాలని పిలుపు ఇచ్చారు.

## ప్రభుత్వ నిరంకుశత్వానికి నిరసన గా నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉద్యోగ, ఉపాధ్యాయులు

**విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం:** రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా జీపీఎస్ విధానం అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న సందర్భంగా దానికి నిరసనగా శుక్రవారం సిపీఎస్ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు.ప్రభుత్వ మొండి వైఖరిని ఏపీ సీపీఎస్ ఉద్యమ నాయకులు ఆర్.నాగ దుర్గారావు విమర్శించారు. ఉద్యోగుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్ అయినసిపిఎస్ ఉద్యోగుల దగ్గర ఉన్న డబ్బులు లాక్కొని ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టి ఒట్టి చేతులతో వాళ్ళని ఇంటికి పంపాలని చూస్తుందన్నారు. ఉద్యోగులకు మంచి చెయ్యడం అంటే వారి నోట్లో మట్టి కొట్టడం కాదని, 6 రాష్ట్రాలలో సాధ్యం అయిన పాత పెన్షన్ విధానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఎందుకు సాధ్యం కావడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలి

**విశాలాంధ్ర-టి నరసాపురం:** విఘ్నేశ్వరుడి నవరాత్రుల మహోత్సవంలో భాగంగా ఐదో రోజు కె జగ్గవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావాలని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీ రామమూర్తి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును రాజకీయ కక్షతోనే అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసిన కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహన రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు జయ్యవరపు శ్రీనివాస రావు, జయ్యవరపు వెంకటేశ్వరరావు, అద్దంకి రాంబాబు,లింగారెడ్డి నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, బొందల పాటి సత్యనారాయణ, పరసా బాల రాజు, దోలా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో రోజుకు రిలే నిరాహారదీక్షలు

**విశాలాంధ్ర-తణుకు:** స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్షలు 10 వ రోజుకు చేరుకున్నాయి. అత్తిలి మండల తెదేపా నాయకులు అర్ధనగ్నంతో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారికి ఆరిమిల్లి రాధాకృష్ణ కండువా కప్పి దీక్షను ప్రారంభించారు. రిలే నిరాహార దీక్ష సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. రాధాకృష్ణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ జగన్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ చంద్రబాబు, లోకేష్ లను, పార్టీ నాయకులను,కార్యకర్తలను టార్గెట్ చేస్తూ వీరందరినీ కూడా జైలుకు పంపించి పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పూతినిడి శ్రీనివాస్, శీతల వెంకట శ్రీనివాస్, అల్లూరి ధనరాజు, పెనుమత్స వెంకటకృష్ణారాజు, ముదునూరి బాలకృష్ణం రాజు, తెలి చిట్టిబాబు, కడలి రామాంజనేయులు, చెన్నం కృష్ణమూర్తి, ఎలుబండి అయ్యప్పస్వామి, దొండపాటి రాజు, గంగులూరి కనకం, కడలి రామకృష్ణ, వేంద్ర దిలీప్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రాణానికి ముప్పు-టిడిపి

**విశాలాంధ్ర -భీమవరం:** చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి శ్రేణులు శుక్రవారం రిలే నిరాహారదీక్షను నిర్వహించి కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును రిమాండ్లో ఉంచిన రాజమండ్రి సెంట్రల్ జైల్లో దవళేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకటసత్యనారాయణ అనే యువకుడు డెంగ్యూ వ్యాధితో మృతి చెందాడని చాలామంది ఖైదీలు డెంగ్యూ ఇతర వ్యాధులతో బాధపడుతున్నారని ఇటువంటి వ్యాధులు వల్ల చంద్రబాబు ప్రాణానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే వైసిపి జగన్ ప్రభుత్వం భారీమూల్యం చెల్లించుకోవడం తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ నాగబాబు, రేవు వెంకన్న, గూడూరి సుబ్బారావు, సయ్యద్ నసీమా బేగం, మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా, బీ.పద్మ, ఎద్దు ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సిఎస్ఎన్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర -భీమవరం:** డాక్టర్ సి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎ ఎస్ ఎన్ రాజు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే వారోత్స వాల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సకుమళ్ళ సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడుతూ నిత్యం ఎన్నో ప్రమాదాల్లో అనేకమంది గాయపడుతున్నారని, అటువంటి వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. ఎ ఎస్ ఎన్ రాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏఎస్ఎన్ రాజు, కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఒలు బొమ్మదేవర ప్రభాకర్‌రావు, రాజ్ కమల్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ పసుపులేటి ప్రభుదాసు మృతి

**విశాలాంధ్ర-పాలకొల్లు:** పాలకొల్లు పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,18వ వార్డు మాజీ కౌన్సిలర్, జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసుపులేటి ప్రభుదాసు శుక్రవారం ఉదయం మరణించారు. ప్రభుదాసు ఆకస్మిక మరణం పట్ల పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. టిడిపికి ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం

**విశాలాంధ్ర-టి నరసాపురం:** రైతు సంక్షేమమే ధ్యేయంగా సొసైటీలు పనిచేస్తున్నాయని మక్కినవారి గూడెం సొసైటీ చైర్ పర్సన్ పిన్నమనేని చక్రవర్తి తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో సొసైటీ మహా జన సభ చక్రవర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ స్వల్ప కాలిక, దీర్ఘకాలిక కణాలతో పాటు పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికే సొసైటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సన్లు దాసరి రాంబాబు, మందులపు మూర్తి, సర్పంచ్ మేతుకుమిల్లి గోపాల రావు,సొసైటీ మాజీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కళా జాతాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర -భీమవరం:** భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తరుపున మూడు సంవత్సరాల పాటు కళాజాతాల నిర్వహణ కోసం వ్యక్తిగతంగా లేదా బృందాలుగా కళాకారుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఆంధ్రప్రదేశ్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ పి.రత్నాకర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ పది మందికి పైగా కళాకారుల బృందం అయితే రెండువేల రూపాయలు, బృందంలో పది మంది లోపు ఉన్నట్టయితే కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజు మొత్తాన్ని "డిడిఒ,సిబిసి,విశాఖపట్నం" పేరిట విశాఖపట్నంలో చెల్లుబాటు అయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవాలని వారు తెలిపారు. దరఖాస్తులను అక్టోబర్ పదవ తేదీ సాయంత్రం ఆరు గంటల లోపు అందే విధంగా "ది జాయింట్ డైరెక్టర్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ, 2వ అంతస్తు, సి.జి.ఓ. కాంప్లెక్స్, ఆటోనగర్, విజయవాడ - 500007 (ఆంధ్రప్రదేశ్)" చిరునామాకు పంపాలని వారు పేర్కొన్నారు.

## వ్యాపారి ఆత్మహత్యాయత్నం

**విశాలాంధ్ర-జీలుగుమిల్లి :** ఓ విలేఖరి తిట్టడంతో మనస్థాపం చెందిన వ్యాపారి శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఒక మీడియా ఛానల్ కి చెందిన విలేఖరి మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేయడమే కాకుండా నీ అంతు చూస్తాను అని వ్యాపారి సాధు చెన్నారావును బెదిరించినట్లు వారు వెల్లడించారు. గత రెండు రోజులుగా మానసికంగా వేధించడం బూతులు తిట్టడంతో మనస్థాపానికి గురైన వ్యాపారి తన ఇంట్లోకి వెళ్లి గదిలో పురుగుల మందు తాగుతుండగా భార్య అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. అప్పటికే పురుగుమందు తాగిన చెన్నారావు అపస్మారకస్థితికి చేరుకోగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు పి ఎస్ సి లో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

**విశాలాంధ్ర - ముదినేపల్లి :** వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని ముదినేపల్లి టిడిపి కన్వీనర్ చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి అన్నారు. మండలంలోని పెదపాలపర్రు గ్రామంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలకు స్వస్తి పలికే రోజులు ఆసన్నమయ్యాయని ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉపాధి కోసం బాసటగా నిలిచిన స్కిల్ డెవలప్మెంట్ నిందవేసి అక్రమ అరెస్టు చేశారని. ఈ సీఎం జగన్ కక్షపూరిత చర్య అన్నారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెడుతూ పక్కదోవ పట్టిస్తున్న వైసీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా రాకేష్, నాయకులు చల్లగుళ్ళ ఆదిత్యచౌదరి , ఎలిశెట్టి లక్ష్మీనరసింహారావు, బొంగు రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** పెద్దేవం గ్రామ పంచాయతీ పరిధిలో 10 లక్షల రూపాయల తో సిమెంట్ రోడ్ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో గ్రామ ఒకటవ

వార్డులో రోడ్ వేస్తామని ఇచ్చిన హామీ మేరకు మంత్రి వనిత మంజూరు చేసిన ఎన్. ఆర్జి.ఎస్ పనులకు సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ,ఎంపీపీ జొన్నకుటి పోసి రాజు, వార్డు మెంబర్లు, సచివాలయం కన్వీనర్ బట్టు సుబ్బారావు, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకునికి 21 జలాలతో అభిషేకం

**విశాలాంధ్ర - జగ్గంపేట :** జగ్గంపేట పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయంలోని స్వామివారికి అభిషేకాలు, ఆలయం వద్ద హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు సురేష్ మాట్లాడుతూ ఆలయం నిర్మించి 30 సంవత్సరాలైన సందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో 21 తీర్థయాత్ర జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేసినట్టు తెలిపారు. రుద్రాభిషేకం నిర్వహించామన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శాంతి హెూమం నిర్వహించామన్నారు. అయ్యప్ప అనే భక్తుడు ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చును వెచ్చించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు

**విశాలాంధ్ర - గోకవరం :** గోకవరం మండలం గంగంపాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండూరి శ్రీను, వేములూరి ఉమాబాబు, సోమల రాఘవ చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ జగ్గంపేట రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద గోకవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సలాపు నలమహారాజు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు ఒక నిజాయితీ నిబద్ధత గల వ్యక్తి అనడానికి నిదర్శనం ఈ రాష్ట్రంలో దేశంలో ప్రపంచంలో, ఎక్కడ తెలుగు వారు ఉన్న చంద్రబాబుకు మద్దతుగా నిలవడమేనన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గోకవరం మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, జీను మణి బాబు, సలాపు నలమహారాజు, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, కంచుమర్తి రాఘవ, పాండ్రంగి రాంబాబు, బత్తుల సత్తిబాబు, కోట సూరిబాబు, మింది నరేంద్ర, రాయి సాయి, బద్ది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శేషారావు దీక్షకు మాజీ మంత్రి మద్దతు

**విశాలాంధ్ర - ఉండ్రాజవరం:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా, గత పది రోజులుగా కొనసాగుతున్న టిడిపి నిరాహార దీక్ష శుక్రవారం మండలం లోని సత్యవాడ లో నిర్వహించారు. నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషా రావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కె ఎస్ జవహర్ హాజరై మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, భూపతిరాజు రవివర్మ, ఉండ్రాజవరం మండల టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, కోమట్ల పల్లి వెంకట సుబ్బారావు, నిడదవోలు నియోజకవర్గ టిడిపి మహిళాధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బుగ్గే శివ రామకృష్ణ శాస్త్రి, ఎంపీటీసీ ఇసుకపల్లి ప్రభావతి, ఉప సర్పంచ్ పి.ప్రసాదరాజు, పెరవలి అతికాల శ్రీను, నియోజవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్ లు, జనసేన నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ హక్కు పట్టాల పంపిణీ

**విశాలాంధ్ర - తాళ్లపూడి :** రావురుపాడు లో జరిగిన జగనన్న భూ హక్కు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాస్ బుక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తీగిరిపల్లి వెంకటరావు, వైస్ ప్రెసిడెంట్ తోట రామకృష్ణ, తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, రావురుపాడు సచివాలయం కన్వీనర్ కొలిశెట్టి నాగేశ్వరరావు, వైఎస్సార్ నాయకులు కోలిశెట్టి దొరాజీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై నురుకుర్తి ఇంట దీక్షలు

**విశాలాంధ్ర - కాకినాడ రూరల్ :** రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలం చెంది ప్రజలకు మేలు కంటే కీడు కలగజేసిన సీఎం వైయస్ జగన్ ప్రభు త్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ప్రభుత్వ వైఫల్యాన్ని తప్పించుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని చిక్కాల రామచంద్రరావు తీవ్రంగా దుయ్యబట్టారు. శుక్రవారం కాకినాడ రూరల్లోని చీడిగలో తెలుగుదేశం పార్టీ నాయకుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అతని ఇంటి వద్ద చేపట్టిన నిరాహార దీక్ష శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక దశావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో 114 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబుపై ఉన్న కేసులు ఎత్తివేయాలని తక్షణం ఆయనను నిరపరాధిగా విడుదల చేయాలని కోరి ప్రార్థించారు. దీక్ష కార్యక్రమంలో రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు పెంకే శ్రీనివాస్ బాబా, పేరాబత్తుల రాజశేఖర్, నున్న దొరబాబు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, వాసిరెడ్డి ఏసుదాసు, గదుల సాయిబాబు, పితాని అప్పన్న, కాకరపల్లి చలపతి, యజ్జల బాబ్జి, కంచుమర్తి లావణ్య, ముమ్మిడివరపు సుబ్రహ్మణ్యం, ముగ్గళ్ల బాబురావు, కొండా వినాయక్, దుర్గ భవాని, వెంకటలక్ష్మి, కొజ్జరపు ఉమా, రెడ్డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మరో 9 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన

- 1745కు చేరనున్న కేంద్రాల సంఖ్య
- అభ్యంతరాలుంటే తెలపండి
- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

**విశాలాంధ్ర-ఏలూరు:** జిల్లాలోని 7 నియోజకవర్గాల పరిధిలో కొత్తగా 9 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం స్పెషల్ సమ్మర్ రివిజన్-2024లో భాగంగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వారాంతపు సమావేశం నిర్వహించారు. కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల్లో ఏలూరు నియోజకవర్గంలో 4, చింతలపూడి లో 4 కేంద్రాలు కైకలూరు లో ఒకటి(1) ఉన్నట్లు తెలియజేశారు. జిల్లాలో ప్రస్తుతం 1736 కేంద్రాలు ఉన్నాయని కొత్తగా ప్రతిపాదించిన 9 కలుపుకుంటే ఈ సంఖ్య 1745 కు చేరనుందని కలెక్టర్ చెప్పారు. 117 పోలింగ్ కేంద్రాలను వేరే ప్రాంతాలకు తరలించేందుకు, 294 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకోసం కూడా ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయా రాజకీయ పార్టీలు ప్రతినిధులకు తెలియజేశారు. .ఈ సమావేశంలో సిర్రా భరత్(బిఎస్పీ), నెరుసు నెలరాజు(బిజెపి), ఎ.రవి(సిపిఎం), రాజనాల రామ్మోహన్ రావు(కాంగ్రెస్), ఎం. ధశరథకుమార్(ఆమ్ ఆద్మీ), పాలి ప్రసాద్(టిడిపి),నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఇన్ చార్జీ డిఆర్ఓ, ఇఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ఇఆర్ఓలు, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, ఆర్డిఓలు ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఝాన్సీరాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.వి. సత్యనారాయణ, ఎపిఐఐసి జోనల్ మేనేజరు బాబ్జి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ మొదటి వారం నుంచి ధాన్యం కొనుగోళ్లు

**విశాలాంధ్ర-భీమవరం:** అక్టోబర్ మొదటివారం నుండి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 2.14 లక్షల ఎకరాలలో వరి సాగు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ-క్రాప్ బుకింగ్ జరుగుతున్న నేపథ్యంలో పంటల సాగు ఆధారంగా ధాన్యం సేకరణకు అధికారులు ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. సుమారుగా 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. జిల్లాలో 409 రైతు భరోసా కేంద్రాలు ఉండగా 387 రైతుభరోసా కేంద్రాల పరిధిలో వరి పంట సాగవుతుందని ప్రాథమికంగా గుర్తించామన్నారు. అక్టోబర్ మొదటి వారం నుండి ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించడానికి అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన సామాగ్రి సమకూర్చుకోవాలన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాకు ఒక కోటి గోనె సంచులు అవసరం అవుతాయని అధికారులు గుర్తించారని వాటిని ముందస్తుగా సమకూర్చుకోవాలన్నారు. ప్రతి మండల తహశీల్దారు పరిధిలో గోనెసంచులు కొంత స్టాకు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ కొరకు నియమించే ప్రత్యేక అధికారుల ఆధీనంలో తేమ యంత్రాలు ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ధాన్యం సేకరించిన తదుపరి మిల్లులకు తరలించే వాహనాలకు జి.పి.ఎస్ ట్రాకింగ్ విధిగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించ డమే లక్ష్యంగా ప్రభుత్వం సేకరణ ప్రక్రియ చేపడుతుందన్నారు. రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు టి.శివ రామ ప్రసాద్, జిల్లా సివిల్ సప్లై అధికారి యన్ సరోజ, డిసివో యం రవికుమార్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయిలో డ్రైనేజ్ క్లీనింగ్

**విశాలాంధ్ర- చాట్రాయి:** ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చాట్రాయి గ్రామపంచాయతీ సర్పంచ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో పోలవరం రోడ్డులో ప్రధాన రహదారి కి ఇరువైపుల డ్రైనేజీ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ. గ్రామం నలుమూలలో ఉన్నటువంటి డ్రైనేజీలో ఉన్న పూడికను చెత్త,చెదారాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో దామెర ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**విశాలాంధ్ర-భీమడోలు:** లారీని బైక్ ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన భీమడోలు సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. స్థానికుల కథనం మేరకు ... పూళ్ళ కి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై భీమడోలు వైపు వెళు తుండగా, భీమడోలు మండలం పూళ్ల-కురెళ్లగుడెం మార్గమధ్యంలో వెనుక డోర్ తీసి ఆగిఉన్న లారీని ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో బైక్ పై ఉన్న పన్నా ఈశ్వర మణికుమార్ (17) అక్కడికక్కడే మృతి చెందాడు. మరొక యువకుడికి తీవ్రగాయాలవ్వడంతో ఆ యువకుడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై భీమడోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్టడీ మెటీరియల్ అందజేత

**విశాలాంధ్ర - పిఠాపురం రూరల్ :** జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)నకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సంకురాత్రి ఫౌండేషన్ అనుబంధ సంస్థ యూత్ ఫర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు నిర్వహించే జాతీయస్థాయి ఉపకార వేతన పోటీ పరీక్షకు తర్ఫీదు అందించడంలో భాగంగా పిఠాపురం, గొల్లప్రోలు నందు గల వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్లు యూత్ ఫర్ సేవా వాలంటీర్ శివ తెలిపారు. ఈ స్కాలర్‌షిప్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే అనుమతి ఉంటుందని వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాలుగు సంవత్సరాలు పాటు ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే స్కాలర్‌షిప్ రూ.12000 పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు హరి, లోవ కుమార్, యూత్ ఫర్ సేవా వాలంటీర్ సువర్ణం మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## స్థల యాజమానులు అప్రమత్తంగా ఉండండి

**విశాలాంధ్ర - కాకినాడ సిటీ :** కాకినాడ నగరంలో ఖాళీగా ఉన్న స్థల యజమానులు అప్రమత్తంగా ఉండాలని లేని పక్షంలో అవి కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని కాకినాడ పెద్ద శివాలయం మాజీ చైర్మన్ రాజనాల విజయ సారధి (కన్నా) అన్నారు. స్థానిక గుదారి గుంట మూడు గుళ్ల సెంటర్ ప్రాంతంలో తనతో పాటు కొందరికి సుమారు 4.40 ఎకరాల స్థలం ఉందని దానిపై కబ్జాదారుల కన్ను పడిందని అప్పటినుంచి తనను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ కబ్జా కోరులకు కాకినాడ నగరపాలక సంస్థకు చెందిన ప్రణాళిక శాఖ అధికారులు సహకరిస్తున్నారని కన్నా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తనకు చెందిన స్థలం వద్ద విలేకరులతో మాట్లాడారు. తనకు చెందిన స్థలంలో రక్షణ నిమిత్తం గోడ నిర్మించుకుంటున్నానని అది కట్టవద్దంటూ సుమారు ఐదు రోజుల క్రితం ప్రణాళిక అధికారులు వచ్చి ఆ స్థలం ప్రభుత్వానిదని చెప్పారన్నారు. దీనిపై తాను తన దగ్గర ఉన్న ఆధారాలతో సహా అధికారులకు పత్రాలు అందించానన్నారు. దానికి వారు సమాధానం చెప్పకపోగా తిరిగి తాను మళ్ళీ శుక్రవారం గోడ నిర్మించుకోవడానికి వస్తే నగర ప్రణాళిక అధికారులు సామాగ్రిని ధ్వంసం చేశారని చెప్పారు. ఈ విషయంపై కోర్టులో కేసు ఉన్నా దౌర్జన్యానికి దిగిన నగరపాలక ప్రణాళిక శాఖపై న్యాయపోరాటం చేస్తానని కన్నా చెప్పారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు కొత్తపల్లి విద్యార్థుల ఎంపిక

**విశాలాంధ్ర - లింగపాలెం :** కొత్తపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అండర్-14, అండర్-17 విభాగపు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలకు 10వ తరగతి చదువుతున్న డి.వాహిని, ఎ.దివ్య వైష్ణవి, 9వ తరగతి చదువుతున్న కె.లక్ష్మీకుమారి, కె.పల్లవి, వి.మిత్రవింద ఎంపికైనట్టు ఫిజికల్ డైరెక్టర్ కామేష్ తెలిపారు. ఎంపిక పోటీలను పెదవేగిలో గురువారం నిర్వహించారు.